జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 29-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 438 పేజీలు: 4 వెల : రూ.7





# గోవిందా.. పలుకవేలా?

**తాను ఎమ్మెల్యే అయిన వంద రోజుల్లోనే ఈ రోడ్డును అభివృద్ధి చేస్తా.. మీ గ్రామ సమస్యను తీరుస్తా.. అంటూ మామిడి గోవిందరావు సిరుసువాడ గ్రామస్థులకు ఎన్నికల సమయంలో వాగ్ధానం చేశారు.. నిజమే కాబోలు అనుకుని గ్రామస్థులంతా చప్పట్లు కొట్టారు. గోవిందరావుకు జై అంటూ యువత జేజేలు కొట్టారు. ఎన్నికలు అయిపోయాయి. గోవిందరావు పాతపట్నం ఎమ్మెల్యే అయిపోయారు.. ఆయన ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చారు.. గ్రామస్థులంతా బాజాబజంత్రీలతో స్వాగతం పలికారు.. అట్టహాసంగా శంకుస్థాపన అయిపోయింది.. ఆ తర్వాత షరామామూలే.. రోడ్డు నిర్మాణం ప్రారంభమే కాలేదు.. ఆ గ్రామస్థులకు రోడ్డు కష్టాలు తీరలేదు.. వివరాల్లోకి వెళితే..**



**కొత్తూరు, ఆగస్టు 28 (వార్త):** కొత్తూరు మండలంలోని సిరుసువాడ-కుంటిభద్ర గ్రామానికి సరైన రహదారి సదుపాయం లేదు. ఉన్న రహదారి గోతులమయంగా మారింది. ఈ రోడ్డు అభివృద్ధికి గత రెండు దశాబ్దాలుగా నాయకులు హామీలు ఇస్తున్నారే తప్ప అమలు చేయడం లేదు. గత కొద్దిరోజులుగా కురిసిన వర్షానికి ఆ గ్రామంలోని రహదారులు పూర్తిగా బురదమయం అవ్వడంతో గ్రామ పాఠశాల విద్యార్థులు, యువత, స్థానికులు నానాయాతన పడుతున్నారు. విద్యార్థులు ప్రతి రోజు ఈ బురద దారిలో సైకిళ్లు వెళ్లకపోవడంతో నడిచి సిరుసువాడ నుంచి కుంటిబద్ర స్కూల్‌కి వెళుతున్నారు. ఈ బురదలో జారిపడుతున్నారు. ఈ దారి దుస్థితిని గ్రామస్థులు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మామిడి గోవిందరావు దృష్టికి ఎన్నికల ముందు తీసుకువెళ్లారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన 100 రోజుల్లోనే పూర్తిచేసి చూపిస్తానని గోవిందరావు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆ రహదారికి అనుకున్న మాట ప్రకారం అట్టహాసంగా శంకుస్థాపన చేశారే తప్ప రోడ్డును మాత్రం వేయలేదు. అతని వెంట ఉన్న నేతలు కూడా ఈ రోడ్డు వైపు ముఖం కూడా చూలేదు. దీంతో గ్రామస్థులకు వర్షాకాలంలో మళ్లీ అవే రోడ్డు కష్టాలు.. రాజకీయ నేతలు ఓట్ల కోసమే తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ రోడ్డు సమస్యపై కొందరు యువత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు సన్నద్ధమవుతున్నారు.



## ఉత్సాహంగా గణనాథుని వేడుకలు



**శ్రీకాకుళం, ఆగస్టు 28(వార్త):** గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచే భక్తులు వినాయక ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గణపతి మండపాల వద్ద గణనాథుని ప్రతిష్ఠించి విశేష పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాలు విద్యుద్దీపాలతో ధగధగ లాడాయి. వివిధ రూపాల్లో గణనాథులు ఆకట్టుకున్నారు. రాత్రి పూట మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు అలరించాయి. పాలకొండ రోడ్డు, రైతుబజార్ రోడ్డు తదితర ప్రాంతాల్లోని గణపతి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు, కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## సుస్వదీప్ కంపెనీ ఉద్యోగాల కోసం 30న ఇంటర్వ్యూలు

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 28 (వార్త):** జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో సుస్వదీప్ కంపెనీలో ఖాళీలను భర్తీ చేయడానికి ఉద్యోగ మేళా ఇంటర్వ్యూలు శనివారం ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం నెహ్రూ యువ కేంద్రంలో నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి కల్పనా అధికారి కె.సుధా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్హతలు కలిగిన 18 నుంచి 40 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు ఇంటర్వ్యూలలో పాల్గొనవచ్చని ఆమె చెప్పారు. ఎంపికైన వారికి నెలకు రూ.13,000 నుండి రూ.20,000 వరకు వేతనం లభిస్తుందని వివరించారు. ఆసక్తి గల నిరుద్యోగులు అన్ని అవసరమైన సర్టిఫికేట్లు, బయోడేటాతో హాజరుకావాలని సూచించారు.

### భవిష్యత్‌ను ముందుకునడిపేది..

## క్వాంటం సాంకేతికతే

**✻ విద్యార్థుల ఆవిష్కరణలు రాష్ట్రానికే గర్వకారణం ✻ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ✻ ట్రిపుల్ ఐటీలో హ్యాకథాన్-25**

**ఎచ్చెర్ల, ఆగస్టు 28 (వార్త):** భవిష్యత్తు ప్రపంచాన్ని ముందుకు నడిపేది క్వాంటం సాంకేతికతేనని జిల్లా కలెక్టర్ దినకర్ పుండ్కర్ అన్నారు. విద్యార్థులు ఈ రంగంలో చేస్తున్న ఆవిష్కరణలు రాష్ట్రానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్-2025లో భాగంగా ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీలో అంతర్గత హ్యాకథాన్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఇందులో విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న ఆవిష్కరణలను చూసి ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్వాంటం సాంకేతికతలతో జాతీయ రక్షణ, నావిగేషన్, సముద్ర పరిశోధనలకు అనువైన మార్గాలను అన్వేషించడానికి ఆర్జీయూకేటీ శ్రీకాకుళం ముందడుగు వేయడం అభినందనీయమని అన్నారు, ఈ విద్యా సంవత్సరం నుంచి 480 మంది విద్యార్థులు క్వాంటం రంగంలో ప్రత్యేక మైనర్ డిగ్రీని ఎంపిక చేసుకున్నట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీజీడి బాలాజీ తెలిపారు. ప్రత్యేక ల్యాబ్‌ల ఏర్పాటుకు విజ్ఞాన సాంకేతిక శాఖకు ప్రతిపాదన సమర్పించామని చెప్పారు. ఈ హ్యాకథాన్ లో క్వాంటం కీ పంపిణీ విధానం, క్వాంటం స్థితి చిత్రీకరణ, సూపర్ డెన్స్ సంకేత పద్ధతులు వంటి ప్రాజెక్టులు అందరి దృష్టిని ఆకర్షిం చాయి. ఈ అంతర్గత పోటీల్లో ఎంపికైన బృందాలు రాష్ట్రస్థాయి తదుపరి రౌండ్లలో ప్రాతినిధ్యం వహించనున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఓ డా. ముని రామకృష్ణ, డీన్ డా.ఎం.శివ రామకృష్ణ, ఫైనాన్స్ అధికారి డా. సిచ్. వాసు, వెల్ఫేర్ డీన్ డా. గేదెల రవి, కంప్యూటర్ విభా గాధిపతి వై. రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## టీచర్ పోస్టుకు ఎంపికైన నడిమికెల్ల కార్యదర్శి రూపావతి

**వీరఘట్టం, ఆగస్టు 28 (వార్త):** నడిమికెల్ల పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న గుంటముక్కల రూపావతి ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటి తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ ఫలితాలలో 78.75 మార్కులతో బయాలజీ విభాగంలో స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు బీసీ-బీ కోటాలో ఎంపికయ్యారు. రూపావతి భర్త కోటేశ్వరరావు నడుకూరు పంచాయతీ కార్యదర్శిగా అలాగే వీరఘట్టం మేజర్ పంచాయతీ ఇంచార్జ్ ఈవోగా పనిచేస్తున్నారు. రూపావతి కార్యదర్శిగా పనిచేస్తున్న కాలంలో పంచాయతీల అభివృద్ధికి ఎంతో కృషి చేసి అందరి అభిమానాలను చూరగొన్నారు. ఈమె ఎంపికపై ఎంపీడీవో బి.వెంకటరమణ, మండల విద్యాశాఖ అధికారులు గౌరునాయుడు, ఆనందరావు, పలువురు పంచాయతీ కార్యదర్శులు, విద్యావేత్తలు రూపావతిని అభినందనలతో ముంచెత్తారు.



# దానాలలో.. అన్నదానం వేరయా ..!

**- ఎంవీ మల్లేశ్వర రావు**

**- నిరాశ్రాయుల భవనంలో అన్నప్రసాద వితరణ**



**శ్రీకాకుళం, ఆగస్టు 28 (వార్త):** అన్నదానం .. మహాదానమని, దానంలో.. అన్నదానం వేరని, పది మంది కడుపు నింపటంలో ఆ ఆనందమే వేరని, సీనియర్ జర్నలిస్ట్ ఎంవి. మల్లేశ్వర రావు గురువారం అన్నారు. స్థానిక గొంటివీధి పట్టణ పేదల నిర్మూలన వ్యవస్థ (నైట్ షెల్టర్) లో నిరశ్రాయులకు, ఎంవి.మల్లేశ్వర రావు అన్నవితరణ చేపట్టి మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ రోజు నైట్ షెల్టర్ లో తలదాచుకుంటున్న నిరుపేదలకు అన్నదానం చేయటం ఆనందంగా ఉందని, ప్రతి సంవత్సరం నా జన్మదినాన్ని ఇక్కడే జరుపుకుంటున్నానని తెలిపారు. వీరికి వీరుతప్పితే, వేరే ప్రపంచం లేదని, ఎవరూ లేక ఒంటరిగా జీవించటం కష్టతరమని, మన ఇంటిలో జరిగే కొన్ని వేడుకలను వీరితో కలసి జరుపుకుంటే వారికి ఆసరాగా మనమున్నామనే భావన కలుగుతుందన్నారు. ప్రతీ రోజు ఎవరో ఒకరు వచ్చి, ఆహారం అందిస్తారని వేచి చూస్తుంటారని, ప్రభుత్వం వీరికి అండగా నిలిచి, ఇక్కడ కనీస వసతిసౌకర్యాలను అందించాలన్నారు. దయచేసి తల్లితండ్రులను, కుటుంబ సభ్యులను కడవరకు విడిచిపెట్టకండని భావోద్వేగంతో అన్నారు.

అన్నవితరణలో చౌదరి సత్యనారాయణ, బాడీ బిల్డర్ విజయకుమార్, ఉర్లం శివతేజ, నైట్ షెల్టర్ అభాగ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు టీడీపీ కమిటీ సభ్యుల కృతజ్ఞతలు

**ఇచ్ఛాపురం, ఆగస్టు 28(వార్త):** తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు యువత అధ్యక్ష, కార్యదర్శులుగా బోర యువరాజు, పైల హరీశ్, మహిళా అధ్యక్షురాలు కూన అన్నపూర్ణ, దక్కత పద్మావతి, బిసి విభాగం కోట రామారావు, సీరపు జోగా రావు, తెలుగు రైతు పిట్ట దివాకర్, దున్న జోగారావు, మైనార్టీ విభాగం ప్రకాష్ చంద్ర నాయక్, లక్ష్మి బెహరాను నియమించారు. ఈ కార్యక్రమంలో దక్కత ఢిల్లీ రావు, లోపింటి పద్మనాభం, కామేష్, మెరుగు సూర్యానారాయణ రెడ్డి, పేదిని బాబ్జి, సహదేవ్ రెడ్డి, దుర్యోధన, ఈశ్వరరావు, సూర్యానారాయణ, గోపి, కృష్ణ, ధర్మారావు, మాధవ్‌రావు పాల్గొన్నారు.



**పలాస, ఆగస్టు 28(వార్త):** పేద ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ చిన్నాబడం ల్లో 672 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతినెలా రేషన్ సరుకులను ఎటువంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేయాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజల పట్టాదారు పాస్‌బుక్, పంట పొలాల సరిహద్దు రాళ్లపై వైసీపీ రంగులు, ఫొటోలు వేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. దానిలో రూ.2 లక్షల కోట్లు మాత్రమే బటన్ నొక్కారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా సీఎం ఫొటోలతో కాకుండా రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతోనే ప్రభుత్వం జారీ చేసిన పత్రాలు ఉంటాయని అన్నారు. త్వరలోనే రీ సర్వే చేసిన పొలాలకు పాసుపుస్తకాలు అందజేస్తామన్నారు. క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుతో తావుండదని, రేషన్ పంపిణీపై ఫిర్యాదులు కూడా ఈ కార్డు ద్వారా చేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, పలాస తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి, పలాస ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, బడ్డ నాగరాజు, పలాస బిజెపి కన్వీనర్ యోగి రామానంద స్వామి, లోడగల కామేశ్వరరావు యాదవ్, గురుటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, సప్ప నవీన్, మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర శ్రీశైన సాధికారిక కమిటీ మెంబర్ కృష్ణంరాజు అన్నారు. గురువారం కిష్టిపురం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుతో అక్రమాలకు తావుండదని, రేషన్ పంపిణీపై ఫిర్యాదులు కూడా ఈ కార్డు ద్వారా చేయవచ్చని అన్నారు. కిష్టిపురం టిడిపి పార్టీ అధ్యక్షుడు తులసిరావు, బూత్ కన్వీనర్ బాబురావు, పార్టీ ఉపాధ్యక్షుడు ఢిల్లీ, మామిడి ఆనందరావు, లక్ష్మీ నారాయణ, వీఆర్వో, డీలర్ పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త చెదారం..ప్రజలకు ఇబ్బందులు



**సారవకోట, ఆగస్టు 28(వార్త):** సారవకోట కరుణాల వీధి ప్రధాన రహదారిపై కాలువల్లో తీసిన చెత్త చెదారం రోడ్డుపై వేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో పారిశుధ్యం పనులు లోపించాయని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఎక్కడ ఏం చేస్తున్నారో ఎలా చేస్తున్నారో అధికారులకే అంతు పట్టడం లేదు. ఉన్నతాధికారులు నిఘా వేసి పారిశుధ్య పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# అవినీతి రహిత రేషన్ పంపిణీ ప్రభుత్వ ధ్యేయం



**నరసన్నపేట, ఆగస్టు 28(వార్త):** నరసన్నపేట మండలం సత్యవరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గురువారం నిర్వహించారు. క్యూఆర్ కోడ్ సిస్టంతో పారదర్శక రేషన్ పంపిణీకి కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం హర్షించదగ్గ పరిణయమని కూటమి నాయకులన్నారు. శాసన సభ్యులు బగ్గ రమణమూర్తి ఆదేశాలుతో సత్యవరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నిర్వహిస్తున్నామని అన్నారు .రేషన్ విధానంలో మార్పు చేపట్టి ప్రజలకు నిత్యఅవసర సరుకులు సకాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందజేయాలి ఉద్దేశ్యంతో చేపట్టిన నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు పంపిణి చేయడం ఓటమి ప్రభుత్వం పారదర్శక పాలనకు నిదర్శనమని నాయకులు అన్నారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, తెలుగు యువత సభ్యులు రావాడ గణపతి, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది గ్రామ నాయకులు, మావూడూరు జగదీశ్ బాబు మెండ నరసింహులు చీపురు జగదీశ్, బెందధాలం రామకృష్ణ, గున్న కామేష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండగ పూట తప్పని నీటి అవస్థలు



**నరసన్నపేట, ఆగస్టు 28(వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీ గాంధీనగర్ పరిసర ప్రాంతాలకు పండగ పూట కూడా తాగునీరు సరఫరా కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలో నీటి సరఫరా అంతంత మాత్రమే జరుగుతోందంటున్నారు. కనీసం వినాయక చవితి పర్వదినం రోజైనా తాగునీటిని సరఫరా చేస్తారేమో అని ఎదురు చూసిన ప్రజలకు నిరాశ మిగిలింది. దీనిపై పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## సొండిపూడిలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**మందస, ఆగస్టు 28(వార్త):** సొండిపూడిలో ఈ నెల 29న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలుగుదేశం పార్టీ నాయకుడు చింతాడ లక్ష్మీనారాయణ చెప్పారు. గ్రామ పెద్దలు, యూత్ ఆధ్వర్యంలో జెమ్స్ హాస్పిటల్ వైద్య బృందం సౌజన్యంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందన్నారు. శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు ఉచితంగా చేయబడుతుందని, అవసరమైన రోగులకు మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందని, వైద్య శిబిరాన్ని సొండిపూడి గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

**ఇచ్ఛాపురం, ఆగస్టు 28(వార్త):** లాలాపేట సచివాలయంలో డిపో నెంబర్ 221 పరిధికి సంబంధించి రేషన్ కార్డు వినియోగదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేపట్టారు.16, 17 వార్డుల ఇంచార్జీలు నాగరాజ్ పాత్రో, జన్నెల సంతోష్ కుమార్ లు పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందించారు.వార్డ్ సచివాల అడ్మిన్ లోవ కుమారి, కార్యదర్శి విల్సన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డిపో డీలర్ గుజ్జు లోకేశ్వరి, టి డి పి వార్డ్ కమిటీ అధ్యక్షుడు కోళ్ల శ్యాంసుందర్, బూత్ కన్వీనర్ గౌడో రవికుమార్, సప్పటి ఉపేంద్ర, దట్టి శ్రీనివాసరావు, కె.ఎస్.ఎస్ లు, తదితరులు పాల్గొన్నారు. సదరం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.



## పారిశుధ్యం, అన్న క్యాంటీన్ పనితీరు భేష్

**పలాస, ఆగస్టు 28(వార్త):** పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ పనితీరు, శానిటేషన్ నిర్వహణ ఫుడ్ క్వాలిటీ ఫుడ్ సకాలంలో అందజేయుట వంటి విషయములపై ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ లో 80% పైగా బాగున్నట్లుగా రిపోర్ట్ లు వచ్చాయని గురువారం పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలియజేశారు. రాష్ట్రంలోనే ఎక్కువగా మంచి పనితీరు ఉన్న మున్సిపాలిటీలో ఒకటిగా పేర్కొన్నారు. శానిటేషన్ విషయంలో కూడా ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ బాగానే ఉన్నదని కొంత మేర పద్మనాభపురం సచివాలయంలో తక్కువగా ఉన్నదని, ఆ ఒక్క సచివాలయం తప్ప అన్ని సచివాలయంల పరిధిలో శానిటేషన్ పనితీరు బాగానే ఉన్నట్లు, వీటిపై కూడా 80% పైగా మంచి అభిప్రాయం వచ్చినట్లు కమిషనర్ తెలియజేశారు. మిగతా సచివాలయంల పరిధిలో లాగే పద్మానాభపురం సచివాలయం పరిధిలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్పెషల్ శానిటేషన్ డ్రైవ్లు, డీసిల్టేషన్ ఆఫ్ డ్రైన్స్ పనులు నిర్వహించడానికి ప్రణాళికలు వేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# దొంగతనం కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష

**కొత్తూరు, ఆగస్టు 28(వార్త):** కొత్తూరులో 2020లో నమోదైన దొంగతన కేసులో నిందితుడికి జైలు శిక్ష విధిస్తూ కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. నివగాంలోని సీతారామ మోడర్న్ రైస్ మిల్లులో తాళం పగులగొట్టి రూ.20 వేలు దొంగిలించిన కేసులో భామిని మండలం, బిళ్ళమడ గ్రామానికి చెందిన రాగోలు బాలకృష్ణ దోషిగా తేలాడు. ఈ కేసును కొత్తూరు పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్‌గా పనిచేసిన ఎస్ఐ ఎం.డి. అమీర్ అలీ రిజిస్టర్ చేయగా, అనంతరం హిరమండలం ఎస్ఐ కూన గోవిందరావు దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం కొత్తూరు జేఎంఎఫ్సి కోర్టు మేజిస్ట్రేట్ కందికట్ల రాణి గురువారం నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో ప్రభుత్వం తరపున ఎల్.నాగభూషణరావు వాదనలు వినిపించారు.



## గణపతిని దర్శించిన ఎమ్మెల్యే దంపతులు

**పలాస, ఆగస్టు 28(వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 24వ వార్డ్ పురుషోత్తపురంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ గణనాధుడుని గురువారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, వెంకన్న చౌదరి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సనాతన ధర్మ రక్షణకై యావత్ హిందూ సమాజం యువతి, యువకులు చిన్నారులంతా కలిసి భక్తి శ్రద్దలతో గణపతి నవరాత్రులు నిర్వహించడం హిందువులుగా గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీటీపీసి చైర్మన్ వజ్జ బాబురావు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి సప్ప నవీన్, కౌన్సిలర్ కె శంకర్, దడియాల నరసింహులు, మల్లేశ్ స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుడి మృతి



**పలాస, ఆగస్టు 28(వార్త):** పలాస రైల్వే స్టేషన్ పరిధిలో తిలారు- హరి శ్చంద్రపురం డౌన్లైన్‌లో బండిపేట సమీపంలో సుమారు 50- 55 సంవత్సరాల వయస్సు గల మగ వ్యక్తి రైలు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడని గురువారం పలాస జిఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ ఎం సోమేశ్వరరావు వెల్లడించారు. మృతుడు కుట్టించిన తెల్లని ఖద్దరు బనీను, ఎర్రని తువ్వాలు, నీలము, తెలుపు నలుపు రంగు కలిగిన చిక్స్ లుంగీ ధరించి ఉన్నారు. మెడలో జాంజాము కూడా వేసుకొని ఉన్నరు. మరిన్ని వివరాలకు పలాస జిఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ మెట్ట సోమేశ్వరరావు 9492250069కు సంప్రదించాలని కోరారు.

## గణితంపై అవగాహన పెంచండి



**జలుమూరు, ఆగస్టు 28 (వార్త):** విద్యార్థులకు మాథ్స్ సబ్జెక్టుపై మరింత అవగాహన కల్పించి మెరుగైన బోధన అందించాలని ఎంఈఓ బమ్మిడి మాధవరావు తెలిపారు. గురువారం జలుమూరు మండలంలోని కేవిఎన్ పేట, సంతల బైలు, ఎర్రన్నపేట పాఠశాలలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. లెక్కల సబ్జెక్టుపై మరింత అవగాహన విద్యార్థులకు పెంచగలిగితే ఉత్తీర్ణత శాతం పెంచేందుకు అవకాశముంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒండ్రుజోలలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ

**కొత్తూరు, ఆగస్టు 28 (వార్త) :** ఒండ్రుజోల పంచాయితీలో వైయస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించరు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, నిజమైన ప్రజా పాలనకు కట్టుబడి ఉండేది వైయస్సార్సీపీ మాత్రమేనని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ ఎప్పటికప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు.గ్రామస్థులు ప్రోత్సాహభరితంగా హాజరై, వైయస్సార్సీపీ పట్ల విశ్వాసం వ్యక్తం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమం అనంతరం గులివిందలపేట నందు గణేష నవరాత్రులలో భాగంగా నాయకులతో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, దుశ్శలువతో సత్కరించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్ గండివలస ఆనంద్, మాజీ పిఎస్ఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ రావు,పారపురం ఎంపిటిసి వనుము లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గంధవరపు నాగేంద్ర, రైతు విభాగ అధ్యక్షులు నిమ్మగడ్డ కృష్ణమూర్తి , మాజీ మండల కార్యదర్శి సంకు వరహాల లింగం, సచివాలయానికి చెందిన శనపతి సత్యం, చిన్నంటి కృష్ణవేణి, వాలంటీర్లు మురళీధర్, నరసింహారావు, ఆదిలక్ష్మి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రోజాయి శశి, యువజన విభాగం సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బషీర్‌బాగ్ అమర వీరులకు నివాళులు

**కొత్తూరు, ఆగస్టు 28 (వార్త):** బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమ అమరవీరుల త్యాగస్ఫూర్తితో విద్యుత్ భారాలపై పోరాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సిర్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. కొత్తూరులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ ఉద్యమ అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం గురువారం నిర్వహించారు. 2000 ఆగస్టు 28న విద్యుత్ ఛార్జీల పెంపుకు వ్యతిరేకంగా హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో జరిగిన ప్రదర్శన సమయంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వారిని స్మరించుకుంటూ నివాళులర్పించిన అనంతరం సిపిఎం నాయకుడు ప్రసాద్ మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం కూడా భారీగా విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాలను మోపుతోందని, అదనంగా అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్లను వెంటనే ఉపసంహరించుకోవాలని" డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నిమ్మక.అప్పన్న, రాములు, ప్రజాసంఘాల నాయకులు పి.రమేష్, సురేష్, రమణ, ఆనందరావు, కృష్ణ, వసంతరావు, రమేష్ తదితరులు పాల్గొని అమరవీరులను స్మరించారు.







**నరసన్నపేట, ఆగస్టు 28(వార్త):** సరిగ్గా 25 సం,,ల క్రితం విద్యుత్ సంస్కరణల పేరుతో భారీగా పెంచిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ జరిగిన ప్రజా ఉద్యమంపై అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం జరిపిన పోలీస్ కాల్పుల్లో అసువులు బాసిన రామకృష్ణ, విష్ణ వర్ధన్ రెడ్డి, బాలస్వామి త్యాగాలను వృథా కానివ్వమని స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద వామపక్షాలు ప్రతిజ్ఞ దినం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంగరాపు సింహాచలం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గత ప్రభుత్వ హయాంలో చేసిన వాగ్దానాలు మరచిపోయి మళ్ళీ విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై ట్రూ అప్ ఛార్జీల పేరుతో, స్మార్ట్ మీటర్ల పేరుతో భారాలు వేస్తే సహించేది లేదని అన్నారు. అమరవీరుల స్ఫూర్తితో మరో ప్రజాపోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వైస్సార్సీపీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తే బద్దలు కొట్టండి అని చెప్పిన లోకేష్ ఈరోజు అడ్డుకున్న వారి వీపులు బద్దలు కొట్టిస్తున్నారని విమర్శించారు. ప్రజలను సమీకరించి పోరాడతామని హెచ్చరించారు. పాతికేళ్ళ క్రితం సంస్కరణల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో నరసన్నపేట, తూలుగు సబ్ స్టేషన్ల నుంచి విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తే అడ్డుకున్నామని, నేడు స్మార్ట్ మీటర్లు వ్యవసాయ, వాణిజ్య కనెక్షన్లకు బిగిస్తున్నారని అన్నారు. ఆదానీతో సెకీ ఒప్పందం రద్దు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సురేష్ బాబు, నెయ్యల నారాయణరావు, మధు, కర్ణవీరుడు, భాస్కర్, లవడు, మన్మధ, తిరుపతి,కాల నర్సింహులు, కోతి శ్రీను, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**పలాస, ఆగస్టు 28(వార్త):** బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాడుదామని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాల పిలుపులో భాగంగా గురువారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద సామూహిక ప్రతిజ్ఞ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు యన్ గణపతి, సిపిఐ యం యల్ లిబరేషన్ నాయకులు తామాడ సన్యాసిరావు, ఏ ఐ వై యఫ్ నాయకులు సి హెచ్ రవి, పి డి యస్ యు నాయకులు యం వినోద్ ఏ పి రైతు సంఘం నాయకులు టి అజయ్ కుమార్,ఏ ఐ కె యం నాయకులు యం రామారావు, లు మాట్లాడుతూ ప్రజలు మోయలేని విధంగా విద్యుత్ భారాలు మోపి, ఆధాని స్మార్ట్ మీటర్లు పెట్టి కార్పొరేట్ లకు ఊడిగం చేస్తుంటే విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో 2020 నాటి పోరాటంలా మరో విద్యుత్ పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు. ట్రూ అప్ చార్జీలు తగ్గించాలని, ఇప్పటికే పెంచిన సర్ చార్జీలు, ఇందనపు చార్జీలు వసూళ్లు ఆపాలని, ఇదివరకే చేసిన దాన్ని సబ్సిడీ గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి రాజు, జి రాజారావు, జె సంతోష్,రైతు కూలీ సంఘం నాయకులు వంకల పాపయ్య, ఏ ఐ సి సి టీ యు నాయకులు పి నాగేశ్వరావు, కె దుష్యంత్,పి కె యస్ నాయకులు కె పురుషోత్తం, ఏ ఐ వై యఫ్ నాయకులు సంతోష్, సాయి, వల్లభరావు తదితరులు పాల్గొన్నారు.






**మందస, ఆగస్టు 28(వార్త):** బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాడుదామని పలువురు ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాల పిలుపులో భాగంగా మందస మండలంలోని రాధాకృష్ణపురం గ్రామంలో సీఐటీయూ భవనం వద్ద సామూహిక ప్రతిజ్ఞ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు పి.దేవేంద్ర, కె.కేశవరావు మాట్లాడుతూ ప్రజలు మోయలేని విధంగా విద్యుత్ భారాలు మోపి, ఆదాని స్మార్ట్ మీటర్లు పెట్టి కార్పొరేట్ లకు ఊడిగం చేస్తుంటే, విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో 2000నాటి పోరాటంలా మరో విద్యుత్ పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు. ట్రూ అప్ చార్జీలు తగ్గించాలని, ఇప్పటికే పెంచిన సర్ చార్జీలు, ఇంధనపు చార్జీలు వసూళ్లు ఆపాలని, ఇదివరకే చేసిన దాన్ని సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం.ధర్మారావు, దుర్యోధన, ఏకసి, కె.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల భూములను వారే సాగు చేయాలి

**పలాస, ఆగస్టు 28(వార్త):** రాజ్యాంగం ద్వారా గిరి జనులకు కేటాయించిన భూములలో వారు మాత్రమే సేద్యం చేపట్టాలని పలువురు న్యాయవాదులు స్పష్టం చేశారు. పలాసలో విద్యావాహిని జూనియర్ కళా శాల లో పలాస మండల న్యాయ సేవ సంఘం ఆధ్వ ర్యం లో గురువారం ప్రత్యేక న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వ హించారు. ముఖ్యఅతిథి పలాస మండల న్యాయవా దుల సంఘం అధ్యక్షుడు మొహమ్మద్ ఫయాజ్‌అహ్మద్, మాట్లాడుతూ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గిరిజనులకు గల హక్కులు, సంక్షేమ పథ కాల అమలు, బాల్య వివాహాల నిషేధంపై వివరించా రు. గిరిజనులకు కేటాయించిన భూములలో వారు మాత్రమే సేద్యం చేయాలని, ఆ భూములను ఇతరులు ఎవరు కూడా ఆక్రమించరాదని సెక్షన్ 5 తెలియజే స్తుందని తెలిపారు. గిరిజనులకు షెడ్యూల్డ్ తరగతుల వారికి కూడా కల్పిస్తున్న రిజర్వేషన్లను యువత సద్వి నియోగం చేసుకోవాలని తెలియజేశారు. మూఢాచారా లకు లోబడి బాల్యవివాహాలు చేయరాదని తెలిపారు. బాల్యవివాహం చేసుకున్న ఎడల అటువంటి వ్యక్తికి ఆ వివాహం జరిపించిన వారికి కూడా జైలు శిక్ష జరిమా నాలు ఉన్నాయని తెలియజేశారు. చట్టం ప్రకారం మైనర్ బాల బాలికలపై ఏ విధమైనటువంటి అత్యాచారం లేదా అటువంటి ప్రయత్నం చేసిన కూడా కఠినంగా జైలు శిక్షలు ఉన్నాయని, చరవాణి ద్వారా ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అన్ని అనర్థాలు కూడా ఉన్నాయని కాబట్టి జాగ్రత్తగా వినియోగించాలని తెలి పారు. బాల,బాలికలకు ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు ఉచిత న్యాయ సేవల టోల్ ఫ్రీ నెంబర్15100, బాలల రక్షణ ఫోన్ నెంబర్1098 కి ఫోన్ చేసి రక్షణ పొందవచ్చని తెలిపారు. సైబర్ క్రైమ్స్‌లో అందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కె.లోకేశ్వరరావు మాట్లాడుతూ, నైతిక విలువలు తో కూడిన జీవనం గడిపితే అస్సలు నేరాలు జరగవని తెలిపారు. బాలలు వారి హక్కులు పొంది, ఉన్నత విద్యను అభ్యశించి ఆనందం గా వున్నప్పుడే రేపటి పౌరులు గా దేశానికి పునాదని తెలిపారు. న్యాయవాదులు కె దేవరాజు, డాక్టర్ కే.లోకేశ్వరరావు, ఈ సదస్సులో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పై ఓవర్ బ్రిడ్జ్ ఎప్పుడు నిర్మిస్తారు?

**నందిగాం, ఆగస్టు 28(వార్త):** సింగుపురం గ్రామంలో సంద్యం గడ్డ విరిగిపోవడంతో రహదారి పూర్తిగా దెబ్బతింది. దీంతో గ్రామ ప్రజలు నిత్యజీవనంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు బాగా దెబ్బతినడంతో వాహనాలు వెళ్ళడమే కాక, పాదచారులు కూడా కష్టాలు అనుభవిస్తు న్నారు. ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి వచ్చే వృద్ధులు, విద్యార్థులు, రోగులు ఆస్పత్రు లకు వెళ్లడంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. సంద్యం గెడ్డకు మరమ్మతులు చేయాలని, రహదారి సక్రమంగా పునర్నిర్మించాలని సింగుపురం ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# మందసలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**మందస, ఆగస్టు 28(వార్త):** తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా ప్రజా విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మందస పట్టణంలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా ప్రాధాన్యత అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సుకు మార్పు జగన్మోహన్ రావు గారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ మాట్లాడుతూ వాడుక భాషోద్యమ నాయకుడైన గిడుగు రామ్మూర్తి చేసిన కృషిని కొనియాడారు. ప్రపంచీకరణ నేపథ్యంలోఅంతరించిపోతున్న మాతృభాషల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సామాజిక కార్యకర్త మట్ట ఖగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. తెలుగు భాష ఎంతో ప్రాచీన వైభవం కలిగి ఉందని అన్నారు. మందస మండల ఎంఈఓ ఎం.లక్ష్మణరరావు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని అవకాశాలు కల్పిస్తుందని, వాటిని వినియోగించుకోవాలని కోరారు. జూనియర్ కాలేజీ తెలుగు అధ్యాపకుడు జి.రమణమూర్తి తెలుగు పద్యాలు పాడుతూ భాష తియ్యదనాన్ని చాటిచెప్పారు.



తెలుగు భాష ప్రాధాన్యత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలకు రజితేంద్రరెడ్డి న్యాయ నిర్ణీతగా వ్యవహరించి మొదటి ద్వితీయ, ద్వితీయ బహుమతులను నిర్ధారించారు. వ్యాసరచనపోటీల్లో మొదటి బహుమతి స్వాతి, 2వ బహుమతి లక్ష్మీప్రసన్న(మందస హై స్కూల్),3వ బహుమతి జె.రాజశేఖర్ రెడ్డి(సూర్యోదయ), 4వ బహుమతి ద్రాక్షాయని(మందస హైస్కూల్), 5వ బహుమతి చొప్పరి శ్రీజ(వివేకానంద), కన్సోలేషన్ బహుమతులను ఎస్.శైలజ(జీజే కాలేజ్, మందస), జె.యామిని(వివేకానంద), ముఖేష్(మందస హై స్కూల్), లోహిత్య బెహర(సూర్యోదయ), అంజలిమహంతి(జీజే కాలేజ్ మందస) గెలుపొందారు. మల్లికార్జునరావు ముగింపు ఉపన్యాసం చెప్పి సభను ముగించారు. కార్యక్రమంలో చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, ప్రసాద్ చౌదరి, దాసరి ఈశ్వరరావు, ఉమాపతి, డి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి శ్రీకారం

**నరసన్నపేట, ఆగస్టు 28 (వార్త):** నరసన్నపేట పట్టణంలో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి, శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్న క్యాంటీన్ భవనం నిర్మాణం త్వరలో పూర్తి ఆవుతుందని ,నిత్యం వేలాది మంది పేదలు, కూలీలు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు.పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్, నీటి సంఘాల అధ్యక్షులు,సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, పజాప్రతినిధులు, తహ శీల్దార్, ఎంపీడీవో, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**పలాస, ఆగస్టు 28 (వార్త):** గోపాలపురం గ్రామానికి చెందిన యావ్వరి వైకుంఠ రావు (62) గురువారం విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. వైకుంఠ రావు ఉదయం పొలం వైపు వెళ్లి తన పొలాన్ని పరిశీలిస్తున్న క్రమంలో గట్టుపైన ఉన్న మోటారు లైను వైరు తెగిపడిన విషయం గమనించి చేతితో వైరును పట్టడంతో షాక్‌కు గురై మరణించాడని పోలీసులు, గ్రామ ప్రజలు తెలిపారు. మృతుడికి భార్య ఉషారాణి, కుమారుడు సాయి తేజ్, కుమార్తె నవ్య ఉన్నారు. భార్య ఉషారాణి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ కె.ఆనందరావు చెప్పారు.

# ఎమ్మెల్యే అశోక్ ఉదారతతో సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు




**ఇచ్ఛాపురం, ఆగస్టు 28(వార్త):** సోంపేటలో నివా సం ఉంటున్న పొట్నూరు సౌజన్య కుమారుడు సాయి రోహిత్ లీవర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నా డని, లీవర్ ట్రాన్స్‌ప్లెంటేషన్ అత్యవసరమని, వారి ఆర్థిక పరిస్థితి వైద్య ఖర్చులకి సరిపడే స్థోమత కాదని కళింగ వైశ్య సంఘాల ప్రతినిధులు, సోంపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వ విప్, బెందా ళం అశోక్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణం స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా 8 లక్షల రూపాయల చెక్‌ను నియోజకవర్గం కళింగ వైశ్య సంఘాలు (ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి,సోంపేట) ప్రతినిధులు, సోంపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకుల సమ క్షంలో పొట్నూరు సౌజన్యకు అందజేశారు. కార్యక్ర మంలో సానా. షణ్ముఖరావు, శాసనపురి ప్రదీప్, పూనా సంతోష్ కుమార్, సూరాడ చంద్రమోహన్, మద్దు కుమార్, చిత్రాడ. శేఖర్, బెల్లాన. శ్రీకాంత్, బీన ఆనంద్, బెజ్జో ప్రదీప్ వైశ్య రాజు రమేష్, సూర్యప్రకాష్, జీవన్, మల్ల బాబురావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానభారతిలో క్రీడా పోటీలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 28(వార్త):** జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వ హించారు. కోకో, కబాడీ, షటిల్ కాక్, బాస్కెల్, వాలీబాల్, లాంగ్ జంప్, త్రిపుల్ జంప్, హైజం తదితర క్రీడాంశాలలో విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యా ర్థులను జ్ఞానభారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి సీఈవో జోహార్‌ఖాన్ అభినం దించారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడల్లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనబరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండ, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాష్ పండా, దూడ రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

# హెచ్‌ఐవీకి నివారణే ఒకటే మార్గం

**పలాస, ఆగస్టు 28(వార్త):** హెచ్ఐవికు ముందు లేదు, నివారణే ఒకటే మార్గమని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వెంకటలక్ష్మి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, జంతు శాస్త్ర విభాగం, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. మాధవరావు మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ప్రసార మార్గాలు, నివారణ చర్యలు, చికిత్సా విధానాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ (అప్సాక్స్), జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ శాఖ (దిశా), వైసీబీ ట్రక్కర్స్ ప్రాజెక్ట్ సహకారంతో ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి విద్యార్థి దశ ఎంతో అమూల్యమైనదని, ఈ సమయంలో సత్ప్రవర్తన, సద్గుణాలు అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతి




రావు, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ బి.నర్సింహులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి.వెంకటరమణ, సైన్స్ విభా గాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ పట్నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు: ఎమ్మెల్యే బగ్గు



**నరసన్నపేట, ఆగస్టు 28 (వార్త):** ఉర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురు వారం జరిగిన అడ్వైజరీ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమ ణమూర్తి హాజరై మాట్లాడుతూ వైద్యులు, గ్రామ స్థాయి సిబ్బంది గ్రామాల్లో అందు బాటులో ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని, మంచం పట్టిన రోగులకు ఇంటి వద్దనే వైద్య సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి త్వరలోనే ప్రహరీ నిర్మాణానికి తీర్మానించారు. కార్యక్ర మంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి జల్లు చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖర్, పిఎసియస్ ఇసా అప్పారావు, క్లస్టర్ ఇంచార్జ్ రావాడ కృష్ణ తాసిల్దార్, ఎంపీడీవో, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెట్టూరులో సంత ప్రారంభం



**కొత్తూరు, ఆగస్టు 28 (వార్త) :** మెట్టూరు బిట్-3 గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, గ్రామాభివృద్ధి భాగంగా నాబార్డ్ నిధులతో కొత్త సంత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, నాబార్డ్ డిజిఎం, డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యం, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో మాట్లాడుతూ గిరిజనులు, రైతుల అభివృద్ధికి సంత ఎంతో దోహదం చేస్తుందని, ఇలాంటి విజయవంతమైన ప్రణాళికలకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నాబార్డ్ డిజిఎం మాట్లాడుతూ రైతులు, గిరిజనులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు అందిస్తాం" అని తెలిపారు.డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్న సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు కృషి అభినందనీయమైనది. ఇలాంటి నాయకత్వం ఉన్న గ్రామం అదృష్టవంతమైంది" అని కొనియాడారు.ప్రత్యేక అతిథిగా హాజరైన మండల వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు మాట్లాడుతూ సంత ఏర్పాటు వంటి కార్యాచరణలు నిజమైన గ్రామాభివృద్ధికి మార్గదర్శకమని పేర్కొన్నారు.సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు గతంలో చేపట్టిన అభివృద్ధి చర్యల్లో గ్రామ రోడ్డుల అభివృద్ధి, రచ్చబండలు, కాలువల పూడికతీత, వీధిదీపాల ఏర్పాటు, సమస్యాత్మకంగా ఉన్న శ్మశానాన్ని తరలింపు సరిచేయడం, గ్రామ సచివాలయం నిర్మాణం, తాగునీటి సరఫరా కొరకు ప్రతి ఇంటికి పైపు లైన్లు అమలు, వృద్ధుల కోసం "అనురాగ నిలయం"కు మద్దతు, ప్రయాణికుల భవనం నిర్మాణం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిలిచిపోయారని ప్రసంగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు మాట్లాడుతూ "దేశ రక్షణలో సైనికుడిగా పనిచేసిన నేను, నా పుట్టిన ఊరిని అభివృద్ధి చేయాలనేది సంకల్పం. గ్రామ ప్రజల సహకారమే నాకే శక్తి. భవిష్యత్తులో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, పెద్దలు, గిరిజనులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంత ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## నెహ్రూ పార్క్‌లో కదంబం మొక్కను నాటిన వాకర్స్

**పలాస, ఆగస్టు 28(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాల్టీలో ముత్యాలమ్మ కోనేరు నెహ్రూ పార్క్‌లో లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరమైన కదంబం మొక్కను వాకర్స్ క్లబ్ సభ్యులు లక్కోజు ధర్మారావు, పలాస ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దడియాల నర్సింహులు గురువారం నాటారు. వాకర్స్ అధ్యక్షుడు రాజేంద్ర, హనుమంతు మురళీమోహన్ దొర, పేరాడ మన్మథ రావు, వీరఘట్టపు వెంకటరావు, లండ నాగరాజు, శీరపు కృష్ణ, బండారు బుజ్జి, వసంత, జగదీష్, లక్ష్మణ్, ఈశ్వర్, రాము, మనోజ్, వాసు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546